సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,5 జూన్ 2024


# అరాచక పాలనకు ప్రజలు స్వస్తి చెప్పారు - టిడిపి నేత నాయుడు



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మునుపెన్నడు లేనివిధంగా ఈ ఐదేళ్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో అరాచక పాలన కొనసాగిందని,అవినీతి, దాడులు, ఆక్రమణలు పెరిగిపోయాయని వాటన్నింటినీ గ్రహించిన ప్రజలు జగన్ పాలనకు స్వస్తిపలికరని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు అన్నారు. మంగళవారం విడుదలైన ఫలితాలుదీనికి నిదర్శనం అన్నారు. ఈనెల 1వ తేదీన ఎగ్జిట్ పోల్స్ పేరుతో వైసీపీ పార్టీ అంతా తమదే అన్నట్లు హడావిడి చేసిందని,ఎగ్జిట్ పోల్స్ నిజం కాదనే విషయం తాను ఆరోజే చెప్పనని నాయుడు అన్నారు. ఐదేళ్ల పాలనలో సామాన్య మధ్య తరగతి ప్రజలతో పాటు రైతులు, నిరుద్యోగులు,ఉద్యోగులు, అసంఘటిత రంగ కార్మికులు విసిగిపోయారని నాయుడు అన్నారు. ఎన్నికల రోజు మధ్యాహ్నంకేవైసీపీ ఏజెంట్లు నాయకులు చేతులెత్తేసారని ఆ రోజే తెలుగుదేశం మిత్రపక్షాల గెలుపు ఖాయం అయిందన్నారు. రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేందుకు కూడా సమయం కేటాయించుకుని వైసిపి పార్టీ హడావుడి చేసేసిందని నాయుడు అన్నారు. ప్రజలు రాష్ట్ర అభివృద్ధి కోరుకున్నారని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, మోడీల నాయకత్వంలో అభివృద్ధి ఉంటుందనే నమ్మకంతో ఊహించని రీతిలో బ్రహ్మరథం పట్టారని ఆయన అన్నారు. ఘన విజయం సాధించిన మిత్రపక్షాల అభ్యర్థులకు,ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్న నారా చంద్రబాబు నాయుడుకు రామ్మోహన్ నాయుడు శుభాకాంక్షలు తెలిపారు.


## ఏలూరు పార్లమెంటు పరిధిలో

# అన్ని సీట్లు ఎన్డీఏకే !

### - ఎంపీ అభ్యర్థిగా టిడిపి, అసెంబ్లీకి 2 జనసేన, 3 టిడిపి,1సీటులో బిజెపి విజయం



పుట్టా మహేష్ యాదవ్
పార్లమెంటు సభ్యులు



బడేటి రాధకృష్ణయ్య (చంటి)
శాసన సభ్యులు



చింతమనేని ప్రభాకర్
శాసన సభ్యులు



సొంగ రోషన్ కుమార్
శాసన సభ్యులు



పత్సమట్ల ధర్మరాజు
శాసన సభ్యులు



చిర్రి బాలరాజు
శాసన సభ్యులు



కామినేని శ్రీనివాస్
శాసన సభ్యులు



కొలుసు పార్ధసారధి
శాసన సభ్యులు

**ఏలూరు,సూర్యబ్యూరో :** ఏలూరు పార్లమెంటు,7 అసెంబ్లీ స్థానాలకు జరిగిన సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం-జనసేన -బిజెపి అభ్యర్థులు ఘన విజయం సాధించారు. 2019 లో జరిగిన ఎన్నికల్లో ఎంపీతో సహా ఏడు అసెంబ్లీ స్థానాలు హాయ్ వసంతం చేసుకున్న వైఎస్ఆర్సిపి, ఇప్పుడు 2024 లో అన్ని సీట్లు కోల్పోవడం గమనార్హం. ఏలూరు ఎంపీ సీటు కూడా తెలుగుదేశం పార్టీ కైవశం చేసుకుంది. ఉంగుటూరు, పోలవరం (ఎస్.టి) అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసేన అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఏలూరుఎంపీగా టిడిపికి చెందిన పుట్టా మహేష్ యాదవ్ విజయంసాధించారు.తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థులుగా ఏలూరు నుండి బడేటి రాధాకృష్ణయ్య (చంటి),చింతలపూడి (ఎస్.సి) నుండి సొంగ రోషన్ కుమార్, నూజివీడు నుండి కొలుసు పార్థసారథి గెలిచారు. పోలవరం (ఎస్టి) నుండిజనసేనఅభ్యర్థిచిర్రి బాలరాజు, ఉంగుటూరు నుండి జనసేన అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు విజయం సాధించారు.అదేవిధంగా కూటమి తరుపున కైకలూరు నుండి మరోసారి పోటీ చేసిన బిజెపి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ గెలుపొందారు.

**- ఎన్నికైన ఎమ్మెల్యేలకు వచ్చిన అధికృత వివరాలు -**ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో టిడిపిఅభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) 62,388 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. బడేటి చంటికి 1,09,359 ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థి ఆళ్ళనానికి కేవలం 49,174 ఓట్లు మాత్రమే వచ్చాయి. దెందులూరు నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ తమ సమీప అభ్యర్థి కొఠారు అబ్బయ్య చౌదరి పై 26,266 ఓట్లతో గెలుపొందారు. చింతమనేని ప్రభాకర్‌కు 1,07,287 ఓట్లు రాగా,అబ్బయ్య చౌదరికి 81,021 ఓట్లు వచ్చాయి.చింతలపూడి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి సొంగా రోషన్ కుమార్ తన సమీప ప్రత్యర్థి కంభం విజయ రాజుపై 27,766 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. రోషన్ కుమార్‌కు 1,20,126 ఓట్లు రాగా. కంభం విజయ రాజుకు 92,360ఓట్లు వచ్చాయి.

నూజివీడు నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి కొలుసు పార్థసారథి తమ సమీప అభ్యర్థి మేక వెంకట ప్రతాప్ అప్పారావుపై 12,378 ఓట్లతో విజయం సాధించారు. పార్థసారథికి 1,08,229 ఓట్లురాగా ,మేకవెంకట ప్రతాప్అప్పారావుకు 95,851 ఓట్లు వచ్చాయి. పోలవరం నియోజకవర్గంలో హెూరాహెూరీగా జరిగిన పోరులో జనసేన అభ్యర్థి చిర్రి బాలరాజు తన సమీప అభ్యర్థి తెల్లంరాజ్యలక్ష్మిపై 7,935ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. బాలరాజుకు 1,01,453 ఓట్లురాగా, రాజ్యలక్ష్మి కి 93,518 ఓట్లు వచ్చాయి.

ఉంగుటూరు నియోజకవర్గంలో జనసేన అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు తన సమీప ప్రత్యర్థి పుప్పాల శ్రీనివాసరావు పై 44,945 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ధర్మరాజుకు 1,08894 ఓట్లు రాగా,వాసు బాబుకు 63,949 ఓట్లు వచ్చాయి. కైకలూరు నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ తన సమీప ప్రత్యర్థి దూలం నాగేశ్వరరావుపై 45,273 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కామినేని శ్రీనివాస్ కు 1,09,280 ఓట్లు రాగా దూలం నాగేశ్వరరావుకు 64,007 ఓట్లు వచ్చాయి.ఈవిధంగాఏలూరు పార్లమెంట్ పరిధిలో ఎంపి,ఎమ్మెల్యేలు అందరు ఎన్డిఎ అభ్యర్థులే విజయం సాధించారు. కాగాగత ఎన్నికల్లో అన్ని సీట్లు సాధించిన వైసిపి ఈసారి జరిగిన ఎన్నికల్లో అన్ని సీట్లు పోగొట్టుకుంది.



భూపతి రాజు శ్రీనివాస వర్మ
పార్లమెంటు సభ్యులు



పులపర్తి రామాంజనేయులు
శాసన సభ్యులు



డా.నిమ్మల రామానాయుడు
శాసన సభ్యులు



పితాని సత్యనారాయణ
శాసన సభ్యులు



కనుమూరి రఘురామ కృష్ణం
రాజు శాసన సభ్యులు



బొమ్మిడి నాయకర్
శాసన సభ్యులు



బొలిశెట్టి శ్రీనివాస్
శాసన సభ్యులు



ఆరిమిల్లి రాధకృష్ణ
శాసన సభ్యులు

## నరసాపురం పార్లమెంటు పరిధిలో

# ఎన్డీఏ కూటమి స్వీప్

### -ఎంపీ స్థానంలో బిజెపి, 4 అసెంబ్లీ స్థానాల్లో టిడిపి, 3అసెంబ్లీ సీట్లలో జనసేన జయకేతనం

**ఏలూరు,సూర్య బ్యూరో :** 2024 సాధారణ అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో అటు ఏలూరు పార్లమెంటరీ స్థానంలో అన్ని సీట్లు, ఇటు నరసాపురం పార్లమెంటరీ స్థానంలో అన్ని సీట్లు, రెండు ఎంపీ సీట్లు తెలుగుదేశం,జనసేను,బిజెపి కూటమి ఘన విజయం సాధించింది. ఈనెల నాలుగవ తేదీ మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో ఎన్డీఏ కూటమి తిరుగులేని ఆధిక్యత సాధించింది. 2019లో జరిగిన ఎన్నికల్లో పశ్చిమగోదావరి జిల్లాలో 13 అసెంబ్లీ స్థానాల్లో, ఏలూరు నరసాపురం పార్లమెంటరీ స్థానాలను వైసీపీ కైవసం చేసుకుంది. పాలకొల్లు ఓన్లీ అసెంబ్లీ సీట్లు మాత్రమే ఆనాడు తెలుగుదేశం దక్కించుకుంది. కానీ ఐదేళ్ల పరిధిలోనే వైయస్సార్సీపి గత వైభవాన్ని ఘోరంగా కోల్పోయింది.

కాగా ఇప్పుడు జరిగిన ఎన్నికల్లో పశ్చిమగోదావరి జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు విజయకేతనం ఎగరవేశారు. నరసాపురం ఎంపీ అభ్యర్థిగా బిజెపి నేత భూపతి రాజు శ్రీనివాస వర్మ 2,76,802 ఓట్ల మేజారిటీతో ఘన విజయం సాధించారు. గతం నుండి ఆనవాయితీగా పలుసార్లు నర్సాపురం లోకసభ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకుంది. గతంలో ప్రముఖ సినీ నటుడు యు. కృష్ణంరాజు,గోకరాజు గంగరాజు వంటి వారు బిజెపి ఎంపీలుగా ఎన్నికైన విషయం విధితమే. ఇక భీమవరం నియోజకవర్గం నుండి జనసేన అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు 66,974 భారీ ఓట్ల మెజారిటీతో సమీప ప్రత్యర్థి,వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్ పై విజయం సాధించారు. రాష్ట్రంలో అందరి దృష్టి సారించిన ఉండి నియోజకవర్గం లో కూటమి అభ్యర్థి, టిడిపి నేత కనుమూరి రఘురామ కృష్ణంరాజు 56,777 భారీ ఓట్ల మెజార్టీతో సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి పివిఎల్ నరసింహారాజుపై విజయం సాధించారు. ఆచంట నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి పితాని సత్యనారాయణ 26076 ఓట్ల మెజారిటీతో సమీప ప్రత్యర్థి వైసిపి ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీ రంగనాథరాజుపై విజయం సాధించారు. పాలకొల్లు నియోజకవర్గం లో 66881 ఓట్ల భారీ మెజారిటీతో టిడిపి అభ్యర్థి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి గుడాల గోపి పై విజయం సాధించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో జనసేన కుటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ 61510 ఓట్ల భారీ మెజారిటీతో వైసిపి అభ్యర్థి మంత్రి కొట్టు సత్యనారాయణ పై విజయం సాధించారు. తణుకు నియోజకవర్గంలో కూటమి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ 71059 ఓట్ల భారీ మెజారిటీతో సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పై విజయం సాధించారు. నరసాపురం నియోజకవర్గంలో కూటమి జనసేన అభ్యర్థి బొమ్మిడి నాయకర్ 49738 ఓట్ల మెజారిటీతో సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి ముదునూరి ప్రసాద్ రాజు పై విజయం సాధించారు. ఈ విధంగా నరసాపురం పార్లమెంటరీ స్థానంలో ఎంపీ స్థానంతో సహా ఏడు అసెంబ్లీ సీట్లలో విజయకేతనం ఎగురవేసింది. దీనితో ఆ పార్టీ నేతల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.


## ఆచంట ఎమ్మెల్యేగా పితాని భారీ విజయం



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికలలో ఆచంట అసెంబ్లీ జనసేన బిజెపి పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పితాని సత్యనారాయణ ,వైయస్సార్ పార్టీ చెరుకువాడ శ్రీ రంగనాథరాజుపై 26554 ఓట్ల మెజార్టీ సాధించి విజయకేతనం ఎగరవేశారు. వివరాల్లోకి వెళితే గతంలో మూడు పర్యాయాలు శాసనసభ్యునిగా గెలిచి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసినప్పటికీ,జగన్ ఒక్క ఛాన్స్ అనే నినాదంతో 2019 సార్వత్రిక ఎన్నికల్లో కొద్దిపాటి తేడాతో ప్రస్తుత వైసిపి అభ్యర్థి శ్రీ రంగనాథరాజు మీద ఓడిపోయారు.అయినప్పటికీ నాటి నుండి నిరంతరం ప్రజలతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకొని అందుబాటులో ఉంటూ వచ్చారు. ముఖ్యంగా గత శాసనసభ్యుడు ఏకపక్ష విధానాలపై విసుగు చెంది, టిడిపి మేనిఫెస్టో ప్రజలు విశ్వసించి ఎన్డీఏ కూటమికి పట్టం కట్టారు. భీమవరం కౌంటింగ్ కేంద్రంలో తొలి రౌండు నుండి పితాని సత్యనారాయణ ముందంజలో ఉన్నారు. ఏ రౌండ్‌లో కూడా సమీప ప్రత్యర్థి శ్రీ రంగనాథరాజు పోటీ ఇవ్వలేక పోయారు. దీంతో నిరాశకులోనైనా వైసీపీ ఏజెంట్లు మధ్యలోనే వెనుతిరగడం విశేషం. తొలి రౌండులో ప్రారంభమైన పితాని సత్యనారాయణ మెజారిటీ 14వ రౌండ్ కి 26554 ఓట్ల మెజార్టీ సాధించి విజయకేతనం ఎగరవేశారు. దీంతో పార్టీ శ్రేణులకు అభిమానులకు ఆనందానికి అవధులు లేకుండా పోయింది. కాగా మహిళలు,నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి పితాని సత్యనారాయణకు పూలమాలలు,బొకేలుతో సత్కరించి,శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## 9వసారి ఉండిలో టీడీపీ విజయ కేతనం

### - కనుమూరి రఘురామకృష్ణం రాజు ఘనవిజయం



**పాలకోడేరు,మేజర్‌న్యూస్:**టీడీపీఆవిర్భావం నుంచి అప్రతిహతంగా తన హవా కొనసాగిస్తున్న ఉండి నియోజక వర్గం ఈ సారి కూడా సైకిల్ కే పట్టం కట్టింది. ప్రస్తుతం ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ నియోజక వర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన కనుమూరి రఘురామకృష్ణంరాజు తన సమీప ప్రత్యర్థి,వైసీపీ అభ్యర్థి పివిఎల్ నరసింహారాజుపై 56,777 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 1,93,865 ఓట్లు మొత్తం పోలవ్వగా 1 లక్ష 16 వేల 902 ఓట్లు సాధించి రఘురామకృష్ణంరాజు జగన్ పై తన కక్ష తీర్చుకున్నారు. వైసిపి అభ్యర్థి పివిఎల్ నరసింహారాజు 60 వేల 125 ఓట్లు సాధించారు. ఆయన ఈ నియోజకవర్గం నుండి రెండవసారి పరాజయం పాలయ్యారు. కాగా టిడిపి రెబల్ అభ్యర్థి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరఫున పోటీ చేసిన కలవపూడి వెంకట శివరామరాజు 13,240 ఓట్లు మాత్రమే పొందగలిగారు.

-తొలినుంచి టిడిపి దే హవా -1983లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఉండి నియోజకవర్గం సైకిల్ ని ఆదరిస్తోంది. 1983,1985,1989,1994 ,1999 జరిగిన వరుస ఎన్నికల్లో 5 సార్లు టిడిపి అ భ్యర్థిగా పోటీ చేసిన కలిదిండి రామచంద్రరాజు విజయం సాధించారు. 2004లో మినహా మరల 2009, 2014 లలో టీడీపీ అభ్యర్థిగా వేటుకూరి శివరామరాజు రెండుసార్లు విజయం సాధించారు.2019లో మంతెన శివరామరాజు విజయం సాధించారు. ఈసారి తెలుగుదేశం అభ్యర్థి ఆర్ఆర్ఆర్ విజయ కేతనం ఎగురవేశారు.

# కడుపు మండిన ప్రతి ఒక్కరూ ఓటుతో సమాధానం

### - జగన్ పాలనపై శాసనసభ్యుడు బొలిశెట్టి శ్రీనివాస్ వ్యాఖ్య



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం నియోజకవర్గం నుండి కూటమి అభ్యర్థిగా జనసేన పార్టీ నుండి పోటీ చేసి గెలుపొందిన బొలిశెట్టి శ్రీనివాస్‌కి తాడేపల్లిగూడెం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె చెన్నయ్య సర్టిఫికెట్‌ను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కూటమి సాధించిన విజయం ప్రజా విజయమని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఓటింగ్ సరళి పరిశీలించిన ఆయన మంగళవారం కూటమి విజయంపై స్పందించారు. తనకు తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో 60 వేల మెజారిటీ అందించిన తాడేపల్లిగూడెం నియోజవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. గతంలో తాను మున్సిపల్ చైర్మన్గా పనిచేసిన సమయంలో ఏ విధంగా అయితే ప్రజలకు నిస్వార్థంగా సేవలందించానో అదే రీతిన తన పాలన ఉంటుందన్నారు. తనకు ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు, సహకరించిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు,నియోజకవర్గ టిడిపి బిజెపి జనసేన నాయకులు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే ఐదేళ్లు ప్రజారంజక పాలన దశగా కూటమి పనిచేస్తుందన్నారు. జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలన తో కడుపు మండిన ప్రతి ఒక్కరు ఓటు రూపంలో జగన్ను మట్టి కరిపించారని బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు.

ప్రజలు డబ్బులకు లొంగరని నిజాయితీగా పనిచేసే నాయకులను అందలం ఎక్కిస్తారని ఎన్నికల్లో రుజువు చేశారన్నారు.

# ఎంపీ భూపతి రాజుకు గారపాటి చౌదరి శుభాకాంక్షలు

**భీమవరం,మేజర్ న్యూస్:** నరసాపురం ఎంపీగా గెలుపొందిన భూపతిరాజు శ్రీనివాస్ వర్మ ను కలసి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,నర్సాపురం పార్లమెంట్ బిజెపి ఎన్నికల ఇంచార్జ్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఎంపీ శ్రీనివాస్ వర్మను భీమవరంలో కలిసి గారపాటి చౌదరి ప్రత్యేకంగా అభినందించారు.



సూర్య
www.suryaa.com
పశ్చిమ గోదావరి
బుధవారం
5 జూన్ 2024


# పితాని విజయంతో టీడీపీ సంబరాలు



**పెనుగొండ,మేజర్ న్యూస్:** మంగళవారం విడుదలైన సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి అభ్యర్థి పితాని సత్యనారాయణకు భారీ మెజార్టీతో విజయం సాధించడంతో వాడవాడలా పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. టీడీపీ, జనసేన,బీజేపీ శ్రేణులు రోడ్డు మీదకు వచ్చి కేరింతలుతో సంబరాలు నిర్వహించారు. పెనుగొండలోని ఎన్ఆర్ కే విల్లా పంక్షన్ హాలు వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా కూటమి శ్రేణు లు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. దీంతో అన్ని గ్రామాల్లో కూడా కూటమి శ్రేణులు ,అభిమానులు, మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కటికిరెడ్డి నానాజీ, మండా ప్రసాద్, రామోజు కిషోర్, నక్క వేద వ్యాస శాస్త్రి, పులిగోరు రవి కుమార్, చలుమూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసిన వారికి ధన్యవాదాలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు ఇండియా కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసిన వారందరికీ ఉభయ పార్టీలు నాయకులు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం ఉదయం ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా సిపిఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు ఎన్నికల కౌంటింగ్ ఏజెంట్స్‌ను కౌంటింగ్ కేంద్రాలకు పంపుతూ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజనాల రాంమోహన్ రావు,సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో బిజెపి మతోన్మాద ప్రైవేటీకరణ విధానాలు వ్యతిరేకిస్తూ ఇండియా కూటమి ఏర్పడింది అన్నారు. దానిలో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్,సిపిఎం,సిపిఐ తదితర పార్టీలు కలసి పోటీ చేశాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు సిపిఐ అసెంబ్లీ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు,కౌంటింగ్ ఏజెంట్స్ పాల్గొన్నారు.

# జీలుగుమిల్లి నుండి చరిత్రలో మొదటి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** పోలవరం చరిత్రలో జీలుగుమిల్లి మండలానికి తొలి ఎమ్మెల్యేఅవకాశందక్కింది. పోలవరం నియోజకవర్గం ఏర్పడిన తర్వాత పోలవరం,బుట్టాయిగూడెం మండలాలకు చెందిన అభ్యర్థులే ఇప్పటివరకు ఎమ్మెల్యేలుగా కొనసాగారు. కాంగ్రెస్ పార్టీ తరపున మొదటిసారిగా జంగారెడ్డిగూడెం మండలానికి చెందిన కణితి త్రిమూర్తులు గెలుపొందారు. 1962లో పోలవరం మండలానికి చెందిన కొండ మొదలు రామిరెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందారు. 1967లో సిపిఐ(భారత కమ్యూనిస్టుపార్టీ)పార్టీతరపున బుట్టాయిగూడెం మండలానికి చెందిన కరాటం బాబురావు గెలుపొందారు .1972లో కాంగ్రెస్ పార్టీకి తరుపున పోలవరం మండలానికి చెందిన రసపుత్ర సింగరాజు గెలుపొందారు. 1977 లో పోలవరం మండలానికి చెందిన రసపుత్ర నాగ మోహన్ కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందారు. తెలుగుదేశం పార్టీఆవిర్భావించిన తరువాత 1982లో బుట్టాయిగూడెం మండలానికి చెందిన మొడియం లక్ష్మణరావు తెలుగుదేశం పార్టీ తరపునగిరి పొందారు. 1985లోజరిగినఉపఎన్నికల్లో బుట్టాయి గూడెం మండలానికి చెందిన మొడియంలక్ష్మణరావు తెలుగుదేశం పార్టీ తరపున గెలుపొందారు. 1989లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున బుట్టాయిగూడెం మండలానికి చెందిన బాడిస దుర్గారావు గెలుపొందారు. 1994లో పోలవరం మండలానికి చెందిన పూనెం సింగన్న దొర తెలుగుదేశం పార్టీ తరపున గెలుపొందారు. 1999లో బుట్టాయిగూడెం మండలానికిచెందినవంక శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ తరపునగెలుపొందారు. 2004,2009లో బుట్టాయి గూడెం మండలానికి చెందిన తెల్లం బాలరాజు కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందారు. 2012 ఒక ఎన్నికల్లో బుట్టాయి గూడెం మండలానికి చెందిన తెల్లం బాలరాజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందారు. 2014లో బుట్టాయిగూడెంమండలానికిచెందినమొడియం శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీతరఫునగెలుపొందారు. 2019లో బుట్టాయి గూడెం మండలానికి చెందిన తెల్లం బాలరాజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మరోసారి గెలిచారు. వైఎస్ఆర్సిపి జనసేన మధ్య పోరు గట్టిగా ఉండడం ఫలితాలు ఊగిసలాడుతుండటంతో అందరిలో ఉత్కంఠ నెలకొంది. అయితే ఈసారి కూడా గెలుపు తమదే నన్న దీమాలో వైసిపి ఉన్నప్పటికీ జనసేన అభ్యర్థి చిర్రి బాలరాజు వైఎస్ఆర్సిపి అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి పై విజయం సాధించారు. పోలవరం చరిత్రలో జీలుగుమిల్లి మండలానికి మొదటి ఎమ్మెల్యేగా చిర్రి బాలరాజు నిలిచారు. ఏజెన్సీ మండలాల్లోని జీలుగుమిల్లి మండలానికి ఇప్పటికీ ఒక ఎమ్మెల్యే స్థానం లభించింది. జీలుగుమిల్లి మండలం అభివృద్ధిలో వెనుకబడి ఉందని చెప్పటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అభివృద్ధిలో ముందుకు తీసుకువెళతారని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కూటమి అభ్యర్థి చిర్రిబాలరాజు గెలుపుతో బుట్టాయి గూడెంలోని బీసీసీబీ మాజీ చైర్మన్ కరాటం రాంబాబు స్వగృహం వద్ద తెలుగు దేశం, జనసేన పార్టీ శ్రేణులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు, కరాటం రెడ్డి నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లూరి కృష్ణ మోహన్,దండా బత్తుల పణి, కరిమికొండ శివాజీ, కట్రెడ్డి కిట్టు, మాజీ సర్పంచ్ కంగాల రాము,కరాటం నాగరాజు పాల్గొన్నారు.





# కూటమి అభ్యర్థుల విజయం పట్ల హర్షం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూటమి,తెలంగాణాలో బిజెపి ఎంపిలు 8 మంది విజయం సాధించటం పట్ల కాపుసంక్షేమ సేవాసంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పులి శ్రీరాములు హర్షం ప్రకటించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కష్టపడి పనిచేసిన కాపు సామాజిక శ్రేణులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# కొత్తపేటలో అంబరాన్నంటిన సంబరాలు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు స్థానిక 43 వ డివిజన్ కొత్తపేటలో ఏలూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నికైన బడేటి చంటికి శుభాభినందనలు తెలుపుతూ కేక్‌కట్‌చేసికార్యకర్తలకు, మహిళలకు, పిల్లలకు పంపిణీచేశారు. ఈకార్యక్రమంలోదావాలరంగా ప్రసాద్, జంప సూర్యనారాయణ,కరణం రాజు,ఉల్లింగల సురేష్, గొంతిన రామకృష్ణ,ఆది,సంబంగి కిరణ్,వలపుల బుజ్జి,కుంచే మాత,కర్రీ లక్ష్మి, కోట్ని పార్వతిఅధికసంఖ్యలోజనసైనికులు,బిజెపి కార్యకర్తలు, టిడిపినాయకులు,కార్యకర్తలుఅధికసంఖ్యలోమహిళలు పాల్గొన్నారు.

# నూజివీడులో పార్థసారథి ఘనవిజయం



**నూజివీడు,మేజర్ న్యూస్ :** నూజివీడు కూటమి అభ్యర్థి, మాజీ మంత్రి కొలుసు పార్థసా రథి గన విజయం సాధించారు. సమీప ప్రత్యర్థి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేక వెంకట ప్రతాప్ అప్పారావు పై 12,378 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 21 రౌండ్లు పూర్తయ్యేసరికి నూజి వీడు టిడిపి అభ్యర్థి కొలుసు పార్థసారథి 12,378ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. పార్థసారధికి 1,07,303 ఓట్లు రాగా ప్రతాప్ కి 95,082 ఓట్లు వచ్చాయి. దీంతో నూజివీడు టిడిపి జనసేన భారతీయ పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికల అధికారి భవాని శంకర్ నుండి ధ్రువీకరణ పత్రాలు ఎమ్మెల్యే పార్థసారధి అందుకున్నారు.

















# ఎంపీలు,ఎమ్మెల్యేలుగా ఎన్నికైన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు

**ఏలూరు,సూర్యబ్యూరో:** పార్లమెంటు సభ్యులుగా, శాసనసభ్యులుగా ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థులకు ఆయా రిటర్నింగ్ అధికారులుధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎంపీ లకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలకు ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు పత్రాలు అందజేశారు.

















# పిల్లలుదృష్టిలోపం లేకుండా చూసుకోవాలి

## - నేత్ర వైద్య నిపుణులు సాంబమూర్తి




**నర్సాపురం,మేజర్ న్యూస్ :** పిల్లలకు దృష్టిలోపం సమస్యలు రాకుండా ఆకుకూరలు, పౌష్టికాహారం తీసుకోవాలని విజయలక్ష్మి కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దువ్వూరి సాంబమూర్తి అన్నారు. శాఖ గ్రంథాలయంలోజరుగుతున్న వేసవి శిక్షణ శిబిరానికి మంగళవారంఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం నయనాలకు తగిన జాగ్రత్తలు దృష్టిలోపం రాకుండా ఉండటానికిమంచి పౌష్టికాహారం ఆకుకూరలు పండ్లు తీసుకోవాలని యోగాసనాలు చేయాలని వత్తిడి కి దూరంగా ఉండాలనిఆయన సూచించారు. పిల్లలు వారి సందేహాలను నివృత్తి చేస్కున్నారు. తదనంతరం మున్సిపల్ స్కూల్ హెచ్ ఎమ్,నాగలక్ష్మి స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ,రిసోర్స్ పర్సన్ ప్రవీణ్ క్రాఫ్ట్‌లో శిక్షణ, కేరోమ్స్, గేమ్స్ ఆడించటం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త సుబ్బారావు, డాక్టర్ రాజేంద్రప్రసాద్, సుదీర్‌మోహన్,సూర్యం బాబు,జీవన్ కుమార్,శ్రీనివాస్,గ్రంధాలయ పాఠకులు పాల్గొనారు. ఈ శిక్షణా తరగతులు గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కెజెఎస్ఎల్ కుమారి ఆధ్వర్యంలో జరిగినవి.

# ఎమ్మెల్యే రామానాయుడుకు ఘన స్వాగతం పలికిన ప్రజలు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ఘనవిజయం సాధించి సొంత నియోజకవర్గం రావడంతో దారిపొడవునా ప్రజలు జేజేలు పలికారు. ఆయన ప్రత్యర్థి వైసిపి కి చెందిన గుడాల గోపి పై 67,945 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. నిమ్మలకు 1,13,114 ఓట్లు రాగా,గోపి కి 45,169 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి కొలుకులూరి అర్జున్ రావు కు 1,945 ఓట్లు పోలయ్యాయి. దీంతో నియోజకవర్గంలో టిడిపి,జనసేన శ్రేణులు బాణాసంచా కాల్చి విజయోత్సవాలు చేసుకుంటున్నారు. భీమవరం నుంచి పాలకొల్లు వరకు ఎమ్మెల్యే రావడానికి 5 గంటలు పైగా పట్టింది. ఆయనకు దారి పొడవునా అన్ని వర్గాల ప్రజలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. పట్టణంలో భారీ ర్యాలీగా గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# నరసాపురంలో బొమ్మిడి నాయకర్ ఘన విజయం

- అందరి సహకారంతో గెలుపు
- నియోజకవర్గ అభివృద్ధికి కృషి
- ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



**నరసాపురం,మేజర్‌న్యూస్:** రాష్ట్రంతో పాటునర్సాపురం నియోజకవర్గంలో ఇప్పటివరకు పని చేసిన ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు నియంతృత్వ ధోరణి,అభివృద్ధిలో వెనకబడి పోవడం తదితర విషయాలు నియోజకవర్గ ప్రజలంతా గమనించిజనసేన, తెలుగు దేశం,బిజెపిల ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేసిన తననుగెలిపించినం దుకు నియోజకవర్గ ప్రజలకు నాయకర్ కృతజ్ఞతలు తెలిపారు. తన గెలుపు కోసం కృషి చేసిన మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు, జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, బిజెపి,జనసేన, తెలుగుదేశం పార్టీల నాయకులు కార్యకర్తల కు నాయకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం నర్సాపురం విచ్చేసిన ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. నర్సాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో 1,43,000 ఓట్లు పోలవ్వగా బొమ్మిడి నాయకర్ మొదటి రౌండ్ నుండి ఆదిక్యత కనబరుస్తూనే ఉన్నారు. మొత్తం 12 రౌండ్‌లలో ఓట్ల లెక్కింపు జరిగింది. మొదటి రౌండ్లో వైసీపీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజుకు 4,333 ఓట్లు రాగా నాయకర్కు 5,921ఓట్లు లభించాయి. 12 రౌండ్లు పూర్తయ్యేసరికి ఈ ఆదిత్య ఇలాగే కొనసాగుతూ వచ్చింది. 49 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో నాయకర్ గెలుపొందారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కానూరి బుజ్జి కి 1883 ఓట్లు రాగా, నోటాకు 1208వచ్చాయి

# కూటమికి జైకొట్టిన కాకినాడ జిల్లా

- కాకినాడ జిల్లాలో కూటమి క్లీన్ స్వీప్
- జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులదే విజయం
- కాకినాడ ఎంపీ స్థానం 2 లక్షల పైచిలుకు మెజారిటీతో గెలుచుకున్న జనసేన
- జగన్ సంక్షేమ పథకాలను పట్టించుకోని కాకినాడ జిల్లా ప్రజలు








**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** ప్రజలు కూటమికే జై కొట్టారు. కాకినాడ జిల్లాలోని తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట, పెద్దాపురం, పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ సిటీ నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు అత్యధిక మెజార్టీలతో ఘన విజయం సాధించారు. కాకినాడ ఎంపీ స్థానం నుండి పోటీ చేసిన జనసేన పార్టీ అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ సైతం వైఎస్ఆర్సిపి అభ్యర్థి చలమశెట్టి సునీల్‌పై రెండు లక్షల పైచిలుకు మెజారిటీతో విజయం సాధించడం విశేషంగా మారింది. అనేక సామాజికవర్గాల కలయికగా ఉన్న కాకినాడ జిల్లాలో జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన ప్రజాసంక్షేమ పథకాలు వైఎస్ఆర్సిపి అభ్యర్థులను విజయ తీరాలకు చేరుస్తాయని అంతా భావించారు. కానీ జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జిల్లా ప్రజలంతా జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను పట్టించుకోకుండా కూటమిగా వచ్చిన మోదీ, చంద్రబాబు, పవన్ నేతృత్వంలోని కూటమి అభ్యర్థులకు అత్యధిక మెజార్టీలను ఇచ్చి గెలిపించారు. తుని నియోజకవర్గం నుండి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం తరపున మంత్రిగా పనిచేసిన దాడిశెట్టి రాజాకు అనుకూల ఫలితాలు ఉంటాయని అంతా భావించారు. కానీ అనూహ్యంగా అక్కడ కూటమి తరుపున పోటీ చేసిన యనమల రామకృష్ణుని కుమార్తె యనమల దివ్యకు 14 వేల పైచిలుకు మెజార్టీతో అక్కడి ప్రజలు విజయనందించారు. 1999 నుండి 2024 వరకు టిడిపి విజయాన్ని నమోదు చేయలేదు. 2024లో తుని నియోజకవర్గం నుండి కూటమి తరుపున పోటీ చేసిన టిడిపి అభ్యర్థి యనమల దివ్య విజయం సాధించడంతో ఆ పార్టీ కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు. జిల్లాలోని అందరి దృష్టిని ఆకర్షించిన నియోజవర్గం పిఠాపురం. నియోజవర్గం నుండి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేయడంతో అందరి దృష్టి పిఠాపురం నియోజకవర్గం పడింది. పిఠాపురం నియోజవర్గం నుండి కూటమి అభ్యర్థిగా జనసేన పార్టీ తరపున పోటీ చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 70 వేల 200 పైచిలుకు మెజార్టీ సాధించారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ మొదటిసారి ఎమ్మెల్యే కావడంతో... జన సైనికులు, వీర మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం నుండి కూటమి అభ్యర్థిగా జనసేన తరఫున పోటీ చేసిన పంతం నానాజీ 72,40 ఓట్ల అత్యధిక మెజార్టీతో భారీ విజయాన్ని నమోదు చేశారు. జగ్గంపేట నియోజకవర్గం నుండి వైఎస్ఆర్సిపి తరపున మాజీ మంత్రి సీనియర్ రాజకీయ నాయకులు తోట నరసింహం బరిలో నిలిచారు. కూటమి తరపున తెలుగుదేశం పార్టీ నుండి సీనియర్ నాయకులు జ్యోతుల నెహ్రూ బరిలో నిలవడంతో వీరిద్దరూ పోటీపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. కానీ ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూటమి వేవ్‌లో జగ్గంపేట నుండి కూటమి తరపున పోటీ చేసిన జ్యోతుల నెహ్రూ 52,775 ఓట్లను సాధించి విజయ డంకా మోగించారు. రాష్ట్రస్థాయిలో అందరి దృష్టిని కాకినాడ జిల్లాలోని పెద్దాపురం నియోజకవర్గం నుండి మూడవసారి విజేతగా కూటమి తరుపున తెలుగుదేశం పార్టీ నుండి నిమ్మకాయల చినరాజప్ప 40,815 ఓట్లతో హ్యాట్రిక్ భారీ విజయాన్ని సాధించారు. ఇక్కడి నుండి వైఎస్ఆర్సిపి తరఫున పోటీ చేసిన దవులూరి దొరబాబుపై భారీ అంచనాలు వెలువడ్డాయి. కానీ కూటమి వేవ్‌లో విజయం నిమ్మకాయల చినరాజప్పనే వరించింది. ప్రత్తిపాడు నియోజవర్గం నుండి దివంగత వరుపుల రాజా సతీమణి వరుపుల సత్యప్రభ కూటమి తరపున తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఇదే ప్రత్తిపాడు నియోజవర్గం నుండి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా పోటీలో ఉన్న వరుపుల సుబ్బారావు కనీస పోటీని ఇవ్వలేకపోయారు. వరపుల సత్యప్రభ ప్రతి





రౌండ్‌లోను తన ఆదిత్యాన్ని కనబరుస్తూ... భారీ విజయం నమోదు చేసి వైఎస్ఆర్సిపి కి షాక్ ఇచ్చారు. కాకినాడ జిల్లాలో అత్యంత కీలకమైన నియోజకవర్గం కాకినాడ సిటీ. కాకినాడ సిటీ నియోజకవర్గం నుండి వైఎస్ఆర్సిపి తరపున సీఎం జగన్మోహన్ రెడ్డి అనుంగు అనుచరుడిగా పేరున్న ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పోటీలో ఉన్నారు. ఇదే నియోజకవర్గం నుండి మత్స్యకార సామాజికవర్గానికి చెందిన వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) కూటమి తరపున తెలుగుదేశం అభ్యర్థిగా బరిలో నిలిచారు. సీఎం జగన్మోహన్ రెడ్డి చరిష్మాతో ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి విజయం సాధిస్తారని అంతా భావించారు. కానీ అనూహ్యంగా కూటమి తెలుగుదేశం అభ్యర్థిగా మత్స్యకారి సామాజికవర్గం నుండి బరిలో నిలిచిన వనమాడి వెంకటేశ్వరరావు 55478 భారీ ఓట్లతో విజయం సాధించి వైఎస్ఆర్సిపి అభ్యర్థి ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డికి షాక్ ఇచ్చారు.

కాకినాడ ఎంపీ కూటమిదే...కాకినాడ ఎంపీ స్థానం నుండి వైఎస్ఆర్సిపి తరపున ప్రముఖ వ్యాపారవేత్త చలమలశెట్టి బరిలో నిలిచారు. గత మూడు దఫాలుగా ఈయన ఇదే కాకినాడ పార్లమెంటు స్థానం నుండి బరిలో నుంచి వరుసగా వరుసగా ఓటమి పాలవడంతో... ఈసారి వైఎస్ఆర్ సీపీ తరుపున పోటీ చేయడంతో విజయం పక్కా అని అంతా భావించారు. కానీ ఇదే కాకినాడ పార్లమెంటు స్థానం నుంచి కూటమి అభ్యర్థిగా జనసేన పార్టీ తరపున పోటీచేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రియమిత్రుడు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ అనూహ్యంగా 2లక్షల పైచిలుకు ఓట్లతో విజయం సాధించారు.

వైసీపీ సంక్షేమం ఇచ్చినా...సీఎం జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా సంక్షేమ పథకాలు అందించినా... జగన్ సంక్షేమ పథకాలను జిల్లా ప్రజలు ఏమాత్రం పట్టించుకోలేదు. సంక్షేమం కంటే అభివృద్ధి కూటమి నేతలు చేసిన ప్రచారాన్ని జిల్లా ప్రజలు బలంగా విశ్వసించి కూటమికి జై కొట్టారన్న వాదనలు వినిపిస్తున్నాయి.